TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్
# ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 47 | ఆదివారం, ఆగస్టు 30, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 47 | 30-08-2026 (SUNDAY) | PAGES: 4 | RS : 5/-

విలేకరులు కావలెను

'ఆదాబ్ సైబరాబాద్'

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సి ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

సంప్రదించాల్సిన నెంబర్
8686861338

## 22ఏ భూముల సమస్యలపై పోరుబాట

### సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏ భూముల వ్యవహారంపై దీక్ష



హైదరాబాద్,తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంది. క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాయల్ శంకర్ 'రైతు యాత్ర'మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

## హిమాలయాల్లో 'మంచు' ముప్పు



నేపాల్:నేపాల్‌లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్?లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం కంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపాతంలో మార్పులు వంటి పరిణామాలు సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

## తలక్రిందులుగా తపస్సు చేసినా..
## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



సూర్యాపేట, ఆగస్టు 29: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడు తూ. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తు న్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేట శ్రీనివాస్‌రెడ్డితీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఓ మాజీ మంత్రి కోడలిని
## మతం మారమన్నారు

### దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని గత పాలనపై ఫైర్



అమరావతి :గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ మాజీ మంత్రి ఇంట్లోనే మత మార్పిడికి ఒత్తిడి జరిగిందని, ఆయన కోడలే ఈ విషయాన్ని బయటపెట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరకు పర్యటనలో 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒక మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి, తనను ఇంట్లో మతం మారమని ఒత్తిడి చేస్తే తాను గట్టిగా నిరాకరించానని చెప్పింది. బయట హిందువులుగా చలామణి అవుతూ ఇంట్లో ఇలాంటి పనులు చేశారు. ఇది చాలా తప్పు. విశ్వాసం అనేది వ్యక్తిగతం, కానీ దాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం దుర్మార్గం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత పాలనలో జరిగిన కొన్ని ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరిగాయని, ఆ పార్టీలో ఉండాలంటే మతమే ఒక కనీస అర్హతగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబు ఆరోపించారు. బలవంతపు మత మార్పిడులు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్లే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇటీవల మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కోడలు మేఘన మీడియా ముందుకు వచ్చి సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల
# గడువు పొడిగించండి

- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఎస్ఐఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన సీఎం
- ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపణ



హైదరాబాద్: సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్?ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలన్న సీఎం, సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. 4 వారాల గడువు ఇవ్వాలి : ఎస్ఐఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన రేవంత్ రెడ్డి, ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపించారు. ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా చదివించాలని, కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభల్లో ఓటరు జాబితా చదివించాలని, నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలని సూచించారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదనపు ఈఆర్‌వోలను నియమించాలి : పట్టణాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. మండల స్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని లేఖలో పేర్కొన్నారు.

## జీవో 97ను రద్దు చేయాలి



హైదరాబాద్, జీవో 97 రద్దు చేయాలని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మాజీ విద్యాశాఖ మంత్రిగా జీవో 97ను రద్దు చేయాలి. పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్‌తో కలిపే ఉంచాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ కిందకు తీసుకురావొద్దు.. తద్వారా విద్యార్థులకు లేని అపోహలు ఏర్పడుతున్నాయి. మేం ఇంజినీరింగ్ చదువుకున్నాం.. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు పోతమా..? అనే లేని అపోహ వాళ్ల మనసులోకి వచ్చింది. స్కిల్ యూనివర్సిటీకి దీన్ని అనుసంధానం చేసి పాలిటెక్నిక్ విద్యతోపాటు కొన్ని స్కిల్స్ నేర్పిస్తే వాళ్లకు వెంటనే ఉద్యోగాలొస్తయని ఆలోచన ప్రభుత్వం చేసి.. కానీ విద్యార్థుల ంతా కూడా మేం లేబర్ డిపార్ట్‌మెంట్‌లోకి వెళ్లం.) పాలిటెక్నిక్ అయిపోతే ఇంజినీరింగ్ పోవాల్సినోళ్లం.. వైట్ కాలర్ జాబ్ చేయాల్సినవాళ్లమే తప్ప మేం కిందికి పోమనే ఆలోచనలో ఉన్నరు.. వాళ్లు కూడా కరెక్టే.. కాబట్టి నేను ప్రభుత్వాన్నికోరు తున్నానన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు ఒక కమిటీ కూడా వేశారు. ఆ కమిటీ వీటన్నింటిని కూడా అధ్యయనం చేస్తున్నది.. నేను ఆ కమిటీకి సూచించేది ఒకటే. పాలిటెక్నిక్ విద్యార్థులను టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోనే కొనసాగించాలి

## 'ఉగ్రవాద రహిత ప్రాంతం దిశగా
## భారత్ లక్ష్యం'

హైదరాబాద్: ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్?సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు. భారత విస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు



బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శి ంచనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించారు. భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

### ఖర్గే సభా వేదికను
## శుద్ధి చేయడం నేరమే



న్యూ ఢిల్లీ :కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్?లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్?మీట్?లో పలు వ్యాఖ్యలు చేశారహల్ద్వానీ రామ్?లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో యూత్ కాంగ్రెస్ భేటీ

**- రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యకలాపాలపై సంతోష్ గౌడ్ వివరణ**



**ఆదాబ్ సైబరాబాద్, రంగారెడ్డి జిల్లా :** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ శనివారం హైదరాబాద్‌లో భేటీ అయింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి సంతోష్ గౌడ్ టీపీసీసీ చీఫ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రంగారెడ్డి జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలను సంతోష్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్‌కు వివరించారు. ముఖ్యంగా యువతను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా ఆకర్షించడం, క్షేత్రస్థాయిలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై యువతతో కలిసి పోరాటాలు నిర్వహించడం వంటి అంశాలపై చర్చించారు. జిల్లా వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్‌ను మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సంతోష్ గౌడ్ తెలిపారు.

# చంపేస్తానంటూ బెదిరింపులు.. డబ్బులు వసూలు చేసిన రౌడీషీటర్ అరెస్ట్



**ఆదాబ్ సైబరాబాద్,శంకర్‌పల్లి:** చంపేస్తా నంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బాధితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న రౌడీషీటర్‌ను శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామానికి చెందిన రౌడీషీటర్ మహమ్మద్ మునీర్ పాషా ఖురేషీ (44) గ్రామంలో పెద్దమనిషిగా వ్యవహరిస్తూ పంచాయతీలు చేస్తుండేవాడు. సుమారు రెండేళ్ల క్రితం మహాలింగాపురానికి చెందిన అజీమ్ తన భార్యతో కుటుంబ సమస్యలు రావడంతో ఆమె వికారాబాద్‌లోని తల్లిగారింటికి వెళ్లిందని, సమస్యను పరిష్కరించేందుకు ఖురేషీని సంప్రదించాడు. ఈ విషయాన్ని ఆసరాగా చేసుకున్న ఖురేషీ.. పంచాయతీ మాట్లాడాలంటే డబ్బులు ఇవ్వాలని, లేకపోతే భార్యను తిరిగి కలవకుండా చేసి విడదీస్తానని అజీమ్‌ను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో పలు దఫాలుగా అజీమ్ నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ఇతరులకు చెబితే చంపేస్తానంటూ బెదిరించినట్లు బాధితుడు శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఖురేషీపై కేసు నమోదు చేశారు. కేసు నమోదైన అనంతరం గత 20 రోజులుగా పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్న ఖురేషీని పోలీసులు రెక్కీ నిర్వహించి శనివారం శంకర్‌పల్లిలో అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ అరెస్ట్‌లో ఎస్సై సురేష్‌తో పాటు కానిస్టేబుళ్లు నాగ భూషణం, యాదగిరి పాల్గొన్నారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నట్లు శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాఖీ కట్టిన కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి నాగరాజ్



**- రాఖీ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా వేడుక**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** రక్షాబంధన్ పండుగ సందర్భంగా శనివారం వికారాబాద్ మున్సిపాలిటీ 30వ వార్డు కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి నాగరాజ్, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగను పురస్కరించుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాఖీ కట్టి, ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా కౌన్సిలర్ కాకి విజయలక్ష్మి నాగరాజ్‌కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# యువతలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం.. క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**- క్రీడలపై ఆసక్తిని పెంచేందుకు స్పోర్ట్స్ కార్యక్రమాలు కీలకం : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా :** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు స్పోర్ట్స్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వికారాబాద్ జిల్లా బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తాను కూడా గతంలో బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయిలో ఆడినట్లు గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి ఫుట్‌బాల్‌లో ప్రతిభ కనబరిచి, వివిధ జిల్లాలపై విజయం సాధిస్తూ నేషనల్ టీమ్ స్పోర్ట్స్‌లో రాణించేందుకు బెంగళూరుకు వెళ్తున్న ఫుట్‌బాల్ జట్టు సభ్యులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వికారాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**- క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి : కలెక్టర్ దీపక్ తివారి**

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ.. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ధ్యాన్‌చంద్ దేశానికి హాకీలో ఎన్నో విజయాలు అందించారని గుర్తుచేశారు. క్రీడాకారులు మండల, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. నీరజ్ చోప్రా, పీవీ సింధు వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని అన్ని క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రతి మండలం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులతో స్పోర్ట్స్ టీమ్‌లను తయారు చేయాలని, విద్యార్థులు ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం చేయడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. "క్రీడలే ఆరోగ్యానికి పునాది.. ప్రతిభకు సరైన వేదిక కల్పిద్దాం" అని పేర్కొన్నారు. ప్రతి యువకుడు క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యంగా, ఉత్సాహంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు వారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్, ఏఐసీసీ ఫుట్‌బాల్ చైర్మన్ కోల్కుంద సంతోష్, డీఎస్పీ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళి, డీఈఓ అబ్దుల్ ఘనీ, డీవైఎస్ఓ నర్సింలు, ఎంపీడీవో వినయ్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జీర్ణాశయంలో ఇన్ఫెక్షన్ వచ్చిన వారు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి.. ఏయే జాగ్రత్తలను పాటించాలి..



కడుపులో ఇన్ఫెక్షన్, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వచ్చినప్పుడు జీర్ణవ్యవస్థకు విశ్రాంతి ఇవ్వాలని చాలామంది భావిస్తారు. అందుకే అరటిపండు, అన్నం, యాపిల్‌సాస్, టోస్ట్‌తో కూడిన బ్రాట్ డైట్ ను చాలాకాలంగా పాటిస్తున్నారు. అయితే కేవలం ఈ నాలుగు ఆహారాలకే పరిమితం కావడం వల్ల శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వాంతులు, తీవ్రమైన విరేచనాలు తగ్గుముఖం పట్టిన తర్వాత క్రమంగా వైవిధ్యమైన, ముఖ్యంగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం జీర్ణవ్యవస్థ కోలుకోవడానికి సహాయపడుతుంది. కలుషితమైన ఆహారం లేదా నీటి కారణంగా వచ్చే కడుపు ఇన్ఫెక్షన్ జీర్ణవ్యవస్థ సాధారణ పనితీరును ప్రభావితం చేస్తుంది. దీంతో విరేచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమయంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై భారం తగ్గుతుంది. అయితే కోలుకునే ప్రక్రియలో శరీరానికి ద్రవాలు, ఎలక్ట్రోలైట్లు మాత్రమే కాకుండా తగినంత శక్తి, విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు కూడా అవసరం.ఎలాంటి ఆహారాలు ముఖ్యం..అరటిపండ్లు, అన్నం, యాపిల్‌సాస్, టోస్ట్‌తో కూడిన బ్రాట్ డైట్‌లోని ఆహారాలు సాధారణంగా తేలికగా జీర్ణమవుతాయి. అందువల్ల కడుపు ఇబ్బందిగా ఉన్నప్పుడు ఇవి కొంత ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ ఆహారాల్లో పోషక వైవిధ్యం పరిమితంగా ఉంటుంది. వాంతులు, విరేచనాల వల్ల శరీరంలోని నీరు, ఎలక్ట్రోలైట్లు తగ్గిపోయే అవకాశం ఉన్నందున కేవలం ఈ ఆహారాలపై ఆధారపడటం పూర్తిస్థాయి పోషక అవసరాలను తీర్చదు. వాంతులు, తీవ్రమైన విరేచనాలు తగ్గిన తర్వాత ఒక్కసారిగా సాధారణ ఆహారానికి మారకుండా క్రమంగా వివిధ రకాల ఆహారాలను తీసుకోవడం మంచిది. ముఖ్యంగా అరటిపండ్లు, ఓట్స్, యాపిల్స్, క్యారెట్లు, ఆలుగడ్డలు వంటి కరిగే ఫైబర్ (సాల్యుబుల్ ఫైబర్) ఉండే ఆహారాలు ఈ దశలో ఉపయోగకరంగా ఉంటాయి. కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థలో నీటిని పీల్చుకుని జెల్ లాంటి పదార్థంగా మారుతుంది. దీంతో పలుచని విరేచనాలను కొంతవరకు నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ కేవలం మలాన్ని నియంత్రించడానికే కాకుండా పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు ఆహారంగా కూడా పనిచేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్ సమయంలో పేగులలోని మైక్రోబయోమ్ ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే మొక్కల ఆధారిత ఆహారాలను క్రమంగా తీసుకోవడం వల్ల పేగుల్లోని మంచి బ్యాక్టీరియా తిరిగి అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది.

మొక్కల ఆధారిత ఆహారాలు అయితే..మొక్కల ఆధారిత ఆహారాల ద్వారా శరీరానికి అవసరమైన కొన్ని విటమిన్లు, ఖనిజాలు కూడా లభిస్తాయి. ఉదాహరణకు అరటిపండ్లు, ఇతర పండ్లు, కూరగాయల ద్వారా లభించే పొటాషియం శరీరానికి అవసరమైన ఖనిజాల్లో ఒకటి. అలాగే కార్బోహైడ్రేట్లు శరీరంలో తగ్గిపోయిన శక్తిని తిరిగి అందించడంలో సహాయపడతాయి. అయితే ఫైబర్‌ను కూడా ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. వాంతులు లేదా తీవ్రమైన విరేచనాలు ఉన్న సమయంలో పచ్చి కూరగాయలు, బ్రాన్, కొన్ని రకాల సంపూర్ణ ధాన్యాల్లో ఉండే కరగని ఫైబర్ (ఇన్‌సాల్యుబుల్ ఫైబర్) ఎక్కువగా తీసుకుంటే ఉబ్బరం, పేగుల్లో అసౌకర్యం పెరుగుతాయి. అందువల్ల ముందుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాలతో ప్రారంభించి, శరీరం తట్టుకునే విధంగా ఫైబర్‌ను క్రమంగా పెంచాలి. విరేచనాల తర్వాత ఆహారంలో అరటిపండ్లు, ఓట్‌మీల్, యాపిల్‌సాస్, ఉడికించిన ఆలుగడ్డలు, ఉడికించిన క్యారెట్లు, ఉడికించిన కూరగాయలతో అన్నం, మెత్తని పండ్లు, కూరగాయల సూప్‌లను చేర్చుకోవచ్చు. ఇవి కడుపుపై ఎక్కువ భారం కలిగించకుండా క్రమంగా సాధారణ ఆహారానికి తిరిగి రావడానికి సహాయపడే ఎంపికలుగా ఉంటాయి.నీరు, ఎలక్ట్రోలైట్స్‌ను భర్తీ చేయాలి..కడుపు ఇన్ఫెక్షన్ నుంచి కోలుకునే సమయంలో ఆహారం కంటే కూడా శరీరంలో నీరు, ఎలక్ట్రోలైట్లను తిరిగి భర్తీ చేయడం అత్యంత ముఖ్యమైన విషయం. వాంతులు, విరేచనాల వల్ల నీరు, ఖనిజ లవణాలు గణనీయంగా కోల్పోయే అవకాశం ఉంటుంది. అందువల్ల ఓఆర్ఎస్ వంటి ద్రవాలు, ఎలక్ట్రోలైట్ కలిగిన పానీయాలను తీసుకోవడం ద్వారా ద్రవాలు, ఎలక్ట్రోలైట్ల లోటును భర్తీ చేయాలి. కొబ్బరి నీరు కూడా ద్రవాలను తీసుకోవడంలో ఒక ఎంపికగా ఉంటుంది. కడుపు ఇబ్బంది ఉన్నప్పుడు చాలా గంటల పాటు ఆహారాన్ని పూర్తిగా మానేయడం కంటే తక్కువ పరిమాణంలో, తరచూ భోజనం చేయడం మెరుగైన విధానంగా ఉంటుంది. లక్షణాలు తగ్గుతున్న కొద్దీ తేలికగా జీర్ణమయ్యే మొక్కల ఆధారిత ఆహారాలను వ్యక్తిగతంగా తట్టుకునే స్థాయిని బట్టి క్రమంగా చేర్చుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా కఠినమైన బ్రాట్ డైట్‌ను అనేక రోజుల పాటు కొనసాగించాల్సిన అవసరం లేకుండా సమతుల్య ఆహారానికి తిరిగి రావచ్చు.వీటిని ప్రయత్నించవచ్చు..భారతీయ ఆహారాల్లో కూడా ఇలాంటి తేలికైన, పోషకమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. యాపిల్‌సాస్‌కు బదులుగా దలియా లేదా సాధారణ కూరగాయల ఖిచ్డీని తీసుకోవచ్చు. ఇవి సులభంగా జీర్ణమవుతూ శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. సాధారణ అన్నానికి బదులుగా ఇడ్లీ, దోశ వంటి ఆవిరితో తయారు చేసిన ఆహారాలను కూడా వ్యక్తిగతంగా తట్టుకునే విధంగా తీసుకోవచ్చు. ఇంట్లో తయారు చేసిన సాధారణ పెరుగు వంటి ప్రోబయోటిక్ ఆహారాలు కూడా కొందరికి ఉపయోగకరంగా ఉంటాయి. అయితే వాంతులు ఆగకుండా కొనసాగడం, రక్తంతో కూడిన విరేచనాలు రావడం, తీవ్రమైన డీహైడ్రేషన్, అధిక జ్వరం, కొన్ని రోజుల పాటు లక్షణాలు తగ్గకపోవడం, తల తిరగడం లేదా అయోమయం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్య సలహా తీసుకోవడం అవసరం.

# పేపర్ కప్పులో వేడి టీ, కాఫీ తాగుతున్నారా? ఈ ప్రమాదం గురించి తప్పక తెలుసుకోండి!

సింగిల్ యూజ్ పేపర్ కప్పుల్లో కాఫీ, టీలాంటి వేడి ద్రవాలు పోసినప్పుడు లక్షలాది మైక్రోప్లాస్టిక్ కణాలు విడుదలవుతాయని ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్ అధ్యయనం వెల్లడించింది. విశ్వవిద్యాలయానికి చెందిన 'క్వీన్స్‌లాండ్ అలయన్స్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ సైన్సెస్' బృందం శిలాజ ఆధారిత పాలిథిన్(పీఈ) పూత పూసిన కప్పులు, అలాగే పాలీలాక్టిక్ యాసిడ్(పీఎల్ఏ) పూత పూసిన కప్పులపై అధ్యయనం చేసింది.వంట పాత్రలను ఎంచుకోవడం
ఈ రెండు రకాల కప్పులు ప్లాస్టిక్ కణాలను విడుదల చేస్తున్నట్లు తేలిందని, అయితే పీఎల్ఏ లేదా బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ పూత కలిగిన కప్పులు 12 రెట్లు ఎక్కువ కణాలను విడుదల చేశాయని డాక్టర్ ఎల్విస్ ఒకోఫో తెలిపారు. కప్పు కాగితంతో తయారైనంత మాత్రాన అది



ప్లాస్టిక్ రహితమని అర్థం కాదు. ఎందుకంటే నీటి నిరోధకతను, నిర్మాణ స్థిరత్వాన్ని అందిండానికి చాలా కప్పుల్లో సన్నని ప్లాస్టిక్ పూత ఉంటుందని అన్నారు. దీని అర్థం పేపర్ కప్పుల వాడకాన్ని ఆపేయాలని కాదని, వాటి లోపలి పూతకు ఉపయోగించే పదార్థాల గురించి వినియోగదారులకు సమాచారం అందించాలనేదే తమ ఉద్దేశమని డాక్టర్ ఒకోఫో అన్నారు. ఈ అధ్యయనం 'ఏసీఎస్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' జర్నల్‌లో ప్రచురితమయ్యింది.

# హైదరాబాద్‌లో నైట్ షిఫ్ట్ బస్ సర్వీసులు సెప్టెంబర్ 1 నుంచి ఈ 6 రూట్లలో అందుబాటులోకి

హైదరాబాద్:హైదరాబాద్‌లో అర్ధరాత్రి వేళ ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుంచి రాత్రిపూట ప్రజా రవాణా సేవలు ప్రారంభం కానున్నాయని గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ సేవలు 6 మార్గాల్లో నడుస్తాయని, ఏవైనా సందేహాలు ఉంటే ప్రజలు 99592 26160 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. 1. రూట్ నంబర్ 222ూ (కోఠి నుంచి పటాన్‌చెరు వరకు) :ఈ మార్గంలో మొత్తం 4 బస్సులు ముషీరాబాద్, మియాపూర్-2 డిపోల నుంచి రెండేసి చొప్పున నడుస్తాయి. అబిడ్స్, లక్డీకాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషా కిరణ్, గుట్టల బేగంపేట, కొండాపూర్ క్రాస్‌రోడ్స్, హఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగూడ, పటాన్‌చెరు ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. కోఠి నుంచి మొదటి బస్సు రాత్రి 11:40 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:30 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)పటాన్‌చెరు నుంచి మొదటి బస్సు రాత్రి 11:00 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:55 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)2. రూట్ నంబర్ 218 (అఫ్జల్‌గంజ్ నుంచి పటాన్‌చెరు) :సీబీఎస్, కోఠి, లక్డీకాపూల్, ఎస్సార్‌నగర్, వై.జంక్షన్, కేపీహెచ్‌బీ, మియాపూర్, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగాబస్సులు: 2 (కాచిగూడ డిపో: 1, మియాపూర్-2 డిపో:



1)అఫ్జల్‌గంజ్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:05 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:15 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)3. రూట్ నంబర్ 219 (సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు) :ప్యారడైజ్, తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, బాలానగర్ క్రాస్‌రోడ్స్, ఐడీపీఎల్, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్?బీ, హైదర్?నగర్, గంగారం, లింగంపల్లి రామచంద్రాపురం మీదుగాబస్సులు : 2 (కంటోన్మెంట్ డిపో: 1, మియాపూర్-2 డిపో నుంచి 1)సికింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)4. రూట్ నంబర్ 290ఖ (హయత్ నగర్ నుంచి సికింద్రాబాద్) :భాగ్యలత, పనామా, ఎల్బీనగర్, అల్కాపురి, నాగోల్, నాగోల్ మెట్రో స్టేషన్, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్?జీఆర్ఐ, తార్నాక, ఆలుగడ్డ బావి, రేతి ఫైల్, సికింద్రాబాద్ ఆల్ఫా, జేబీఎస్ మీదుగబస్సులు : 3 (హయత్ నగర్ డిపో నుంచి 2, కంటోన్మెంట్ నుంచి 1).హయత్ నగర్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ఫ్రీక్వెన్సీ : ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి).సకింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒక బస్సు).5. రూట్ నంబర్ 195ఔ (బాచుపల్లి నుంచి వేవ్‌రాక్ వరకు) :నిజాంపేట్, నిజాంపేట్ క్రాస్‌రోడ్స్, జేఎన్?టీయు, హైటెక్ సిటీ, ఈఎస్?ఐసీ, ఇందిరా నగర్, ఇన్ఫోసిస్, ఇన్ఫోటెక్ మీదుగా.బస్సులు: 3 (మియాపూర్-2 డిపో నుంచి).బాచుపల్లి నుంచి : మొదటి బస్సు రాత్రి 9:15 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:10 గంటలకు (ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు).

# నేర రహిత వికారాబాద్ కోసం అర్థ సుధాకర్ రెడ్డి కీలక ముందడుగు

**- సీసీ కెమెరాల మరమ్మతులు, నిర్వహణకు రూ.2 లక్షల చెక్కు అందజేత**



ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా : పట్టణ ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మరో ముందడుగు వేశారు. సీసీ కెమెరాల రిపేర్, నిర్వహణ కోసం రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని తెలిపారు. నేరాల నివారణలో తన వంతు బాధ్యతగా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణంలో మరింత విస్తృతంగా సీసీ కెమెరాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న కెమెరాల మరమ్మతులు, నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సుధాకర్ రెడ్డి కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతో సురక్షితమైన, నేర రహిత వికారాబాద్ పట్టణాన్ని నిర్మించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం.. నిందితుడి అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు 29: నగరంలోని శామీర్‌పేట్‌లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుపడటం కలకలం రేపింది. యువత, చిన్నారులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీఎత్తున గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్, అతడి భార్య పూజారి కొంతకాలంగా శామీర్‌పేట్‌లో నివసిస్తున్నారు. వారు ఓ పాన్‌షాప్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వారు.. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారు. పాన్‌షాప్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. సదరు షాప్‌పై దాడి చేశారు. బైద్‌నాథ్‌ను అరెస్ట్ చేసి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు పాఠశాలలు, కాలేజీల వద్ద నిఘా పెంచారు. తల్లి దండ్రులు తమ పిల్లలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల జాగ్రత్త వహించాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 29:పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అణచి వేయాలని చూడటం దుర్మార్గమన్న జనసేనపాలి టెక్నిక్ కళాశాలల భవిష్యత్తును గందరగోళం లోకి నెట్టేస్తున్నారని మండిపాటువిద్యార్థుల జీవితాలతో ఇంకెన్నిసార్లు ఆడుకుంటారని ప్రశ్నరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న పాలి టెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను పోలీసులు, లాఠీఛార్జ్‌లు, అక్రమ అరెస్టులతో అణచి వేయాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల భవిష్యత్తును తీవ్ర గందరగోళంలోకి నెడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు శవరాజ కీయాలు, పరస్పర నిందారోపణల నాటకాలకు తెరలేపాయని తన ఎక్స్ వేదికగా ధ్వజ మెత్తింది.హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పదే పదే లాఠీలు



ఝుళిపిస్తూ రోడ్లపైకి ఈడ్చడం ఏంటని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ఇంకెన్ని సార్లు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటారని, ఎంతమందిపై కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తక్షణమే తన నిరంకుశ, మొండి వైఖరిని వీడాలని... విద్యా వ్యవస్థ నాశనమవుతోందనే ప్రజల, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకోవాలని హితవు పలికింది.ప్రస్తుత తరుణంలో తెలంగాణ యువతకు కావాలి ్సింది నాణ్యమైన సాంకేతిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, భవిష్యత్తుకు భరోసానిచ్చే ఉపాధి అవకాశాలే తప్ప ఈ అణచివేతలు కాదని జనసేన స్పష్టం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ఈ నియంతృత్వ పోకడలను పక్కనపెట్టి విద్యార్థుల గోడును వినాలని డిమాండ్ చేసింది. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టే ముందు వివేకంతో ఆలోచించి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది.

# సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

హైదరాబాద్, ఆగస్టు 29:

సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం) రాష్ట్ర సచివాలయం లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నా రు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ



హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజ నర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు.దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణలో క్రాప్ హాలిడే..ఏపీలో క్రాప్ ఫెస్టివల్

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటి రంగంలో అవలంభిస్తున్న విధానం వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఏపీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండడంతో తెలంగాణలో క్రాప్ హాలిడే కు సిద్ధమవుతుండగా ఏపీలోలో మాత్రం పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరును తీసుకునే ధైర్యం చేసేది కాదని వెల్లడించారు. వెలిగొండ టన్నెల్ పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి కాగా దానితో సమానంగా ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.నికర జలాల నుంచి 11



టీఎంసీ లు వెలిగొండ ద్వారా సాగునీరు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం చెబుతున్నా కానీ, దానికి మించి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు రైతుల మీద ప్రేమ ఉంటే వెలిగొండ ప్రాజెక్ట్ కు నికర జలాల నుంచి నీళు తీసుకోకుండా వరద జలల నుంచి మాత్రమే నీళ్లు తీసుకోవాలని ఏపీకి సూచించాలని కోరారు. కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్డీఎస్ఏ మాత్రం క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చిందని గుర్తు చేశారు.

# తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్



హైదరాబాద్, ఆగస్టు 29:తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది.ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు.

# ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్‌పై వేటు.. అసదుద్దీన్‌ను నిలదీసిన రాజాసింగ్

హైదరాబాద్, ఆగస్టు 29:మజ్లిస్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ ను ంచి బహిష్కరణ అర్ధరాత్రి చర్యల వెనుక కార ణాలు చెప్పాలన్న రాజాసింగ్ అసదుద్దీన్ ఓవైసీ మీడియా ముందు వివరణ ఇవ్వాలని డిమాండ్ ల్యాండ్ వివాదాలు, వ్యక్తిగత ఆరోపణలే కారణ మంటూ ప్రచారం డీప్‌ఫేక్ వీడియోల అం శంపైనా స్పష్టత కోరిన బీజేపీ ఎమ్మెల్యే ఆల్ ఇం డియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ నిర్ణ యం వెనుక ఉన్న అసలు కారణాలను ప్రజల ముందు ఉ



ంచాలని ఆయన మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని డిమాండ్ చేశారు. అర్ధరాత్రి రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరి స్తున్నట్లు మజ్లిస్ పార్టీ ప్రకటించింది. దీనితో పాటు, ఆయన తక్షణమే తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆదేశించింది. ఆయనపై ఉన్న కొన్ని వివాదాల కారణం గానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు సంకేతాలిచ్చినప్పటికీ, బహిష్కరణకు గల నిర్దిష్ట కారణాలను మాత్రం అధికారికంగా వెల్లడించలేదు.ఈ నేపథ్యంలో రాజాసింగ్ మాట్లాడుతూ, ఈ బహిష్కరణ పాతబస్తీ ప్రజల్లో అనేక సందేహాలను రేకెత్తించిందని అన్నారు. అర్ధరాత్రి వేళ అత్యవసరంగా ఇటువంటి చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఎందుకు తలెత్తాయో పార్టీ నాయకత్వం వివరించాలని ఆయన ప్రశ్నించారు. అసదుద్దీన్ ఓవైసీ జాతీయ మీడియా ముందుకు వచ్చి, ఈ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. భూవివాదాలు, లైంగిక వేధింపుల అంశాలకు సంబంధించిన ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్నాయని రాజాసింగ్ గుర్తుచేశారు. గతంలో తనను డీప్‌ఫేక్ వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని రహ్మత్ బేగ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తాజా పరిణామాలకు ఆ ఘటనతో ఏమైనా సంబంధం ఉందా అనే విషయంపై క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తిరుమల తరహాలో వైవిధ్యంగా - ఇంద్రకీలాద్రిపై ఆధునిక వంటశాల



**తిరుమల:** తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ఇంద్రకీలాద్రిపై కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఆధునిక వసతులతో రోజుకు 10,000 మంది భక్తులకు ఆహారం అందించనున్నారు. ఆధునిక సాంకేతికతతో కచ్చితమైన కొలతల ద్వారా తాజా, నాణ్యమైన అన్నప్రసాదం భక్తులకు వడ్డించనున్నారు. దుర్గమ్మ కొండకు వచ్చే భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. కానీ పురాతన వంట విధానంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. అందుకే అక్షయపాత్ర ఫౌండేషన్ సాంకేతికతను వినియోగించుకున్నా రు. తద్వారా అన్నప్రసాదం తయారీ, నిర్వహణ దుర్గగుడి ఆధ్వర్యంలో జరగబోతున్నాయి. రాబోయే 30 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఏర్పాటు చేయబోతున్నారు. తాజాగా దుర్గమ్మ ఆలయంలో రూ.26 కోట్లతో అన్నదాన భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో సెంట్రల్, అన్నదానం స్టోర్, వంట తయారీ, క్యూలైన్లు, వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి అంతస్తులో భక్తులు అన్నదానం స్వీకరించే డైనింగ్ ప్రాంతం అందుబాటులో ఉంది. అదే విధంగా ఒకేసారి 1000 మంది భోజనాలు చేసే సౌకర్యం ఈ అన్నదాన భవనంతో అందుబాటులోకి వచ్చింది. భక్తుల అవసరాలకు తగ్గట్టు: ఆధునిక వంటశాలతో నిత్యావసరాల వృథా అరికట్టవచ్చు. అదేవిధంగా ఆహార నాణ్యత పెరుగుతుంది. ఏటా రెండు కోట్ల మంది భక్తులు వస్తున్నారు. దసరా, భవానీ దీక్షల ఉత్సవాల సమయంలో వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం చాలా కష్టంగా మారుతోంది. ఇకపై అటువంటి ఇబ్బందులు తొలగినున్నాయి. ఆధునిక ఆటోమేటెడ్ యంత్రాల వినియోగం వల్ల ఒకే రకమైన ఉష్ణోగ్రత, ఉడికే సమయం ద్వారా కచ్చితమైన నాణ్యత, రుచి ఉండబోతున్నాయి. అద్భుత పరిష్కారం: ప్రస్తుతం దుర్గగుడిలో అన్నదాన భవనంతో పాటు సరైన వంటశాల సదుపాయం లేదు. ఈ లోటును భర్తీ చేసేందుకు హరేకృష్ణ మూమెంట్ ఛారిటబుల్ (అక్షయపాత్ర) ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.95 కోట్లతో అధునాతన స్టీమ్ ఆధారిత కిచెన్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో దశాబ్దాలుగా భక్తులు అన్నప్రసాదం విషయంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుంది. తిరుమల తరహాలో: తిరుమల శ్రీవారి దర్శనానికి ఎన్ని వేల మంది భక్తులొచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నం పెడతారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వినియోగించే భారీ బాయిలర్లు, స్టీమ్ కెటిల్స్‌ను వినియోగించే ఆహారం తయారీ విధా నాన్ని ఇప్పుడు ఇంద్రకీలాద్రిపైనా రాబో తోంది. ఆహారం తయారీ, ప్యాకింగ్‌లోటును భర్తీ చేసేందుకు హరేకృష్ణ మూమెంట్ ప్రక్రియలో మానవ స్పర్శను గణనీయంగా తగ్గించి, ఎఫ్ఎస్ఎస్ఏఐ, అంతర్జాతీయ జీఎంపీ హైజీన్ ప్రమాణాలకు తగ్గట్టుగా తయారు చేయనున్నారు. ఆహారం చల్లారకుండా ఉండేందుకు స్టెయిన్?లెస్ స్టీల్ ఇన్సులేటెడ్ పాత్రలను వినియోగిస్తారు. దేశీయంగా వేల సంఖ్యలో అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక వంటశాలలు నడుపుతున్నారు. అధునాతన సాంకేతికతతో పాటు శాస్త్రీయ విధానాన్ని జోడించి కిచెన్ చేయనున్నారు. దుర్గగుడి ఆలయ సిబ్బందికి సైతం వాళ్లే శిక్షణ కూడా ఇవ్వబోతున్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ వినియోగించుకోవడం లేదు




**శ్రీశైలం :** శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ దానిని ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టులో దాదాపు 71 శాతం వరకు నీటి నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ... సోమశిల, కండలేరు జలాశయాలకు నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని ఆయన నిలదీశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వెంటనే నీటిని ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని... రాయలసీమ, నెల్లూరు జిల్లా రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన ఉద్దేశమా అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలోని జలాశయాలు అడుగంటిపోయే పరిస్థితి దాపురించినా ప్రభుత్వం మౌనంగా ఉండటం వెనుక ఉన్న దురుద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి నీటిని ఎడాపెడా తరలించుకుపోతుంటే, ఏపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని కాకాణి మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఏపీ రైతుల జీవితాలను తాకట్టు పెడుతున్నారా అని ప్రశ్నించారు. సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం వల్లే మొదటి పంటకే సాగునీరు అందక నెల్లూరు జిల్లా రైతాంగం ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.

# గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు



**అమరావతి :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్య తలు చేపట్టిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు, గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి చెట్లు నరకడం తప్ప, నాటాలనే ఆలోచన రాలేదని, తమది నరికే సంస్కృతి కాదని, నాటే సంస్కృతి అని స్పష్టం చేశారు. హరితాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి లోని అరణ్యారామం నందవనంలో నిర్వహిం చిన 'అశ్వత్థ నారాయణ వివాహం' కార్యక్ర మంలో నాగబాబు తన అర్ధాంగి పద్మజతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆయన దంపతులు రావి-వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. అడవుల నరికివేత, విచక్షణారహిత మైనింగ్ వంటి చర్యలతో మనమే భూమాతను గాయపరుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు తనకు ఒకేరకమైన ఆలోచనలు ఉన్నాయని నాగబాబు తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే తమను ఒకే వేదికపైకి తెచ్చిందని అన్నారు. భారతీయ సంప్రదాయంలో రావి, వేప చెట్లకు విశిష్ట స్థానం ఉందని, వాటిని కలిపి నాటడం వల్ల జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

# దేశానికే ఆదర్శంగా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ




**తిరుపతి, ఆగస్టు 29:** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం (ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) సందర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లిరాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు గ్రామీణ పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

# ఎవరూ హైదరాబాద్ రావద్దు, రెండు రోజుల్లో నేనే గుంటూరు వస్తా



**అమరావతి :** వైసీపీ నేత అంబటి రాంబాబుకు విజయవం తంగా స్టెంట్ల చికిత్స రొటీన్ చెకప్‌లో భాగంగా గుండెలో రెండు బ్లాకులు గుర్తింపు ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి హైదరాబాద్ రావద్దని, రెండు రోజుల్లో గుంటూరు వస్తానని కార్యకర్తలకు సూచన హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్న మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తన ఆరోగ్య పరిస్థితిపై స్వయంగా స్పందించారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా తన గుండెలో రెండు బ్లాకులు గుర్తించారని, వైద్యుల బృందం విజయవంతంగా స్టెంట్లు వేసి చికిత్స పూర్తి చేసిందని ఆయన తెలిపారు. తనను పరామర్శించేందుకు ఎవరూ హైదరాబాద్ రావద్దని, రెండు రోజుల్లో తానే గుంటూరుకు తిరిగి వస్తానని, అక్కడే అందరం కలుసుకుందామని పార్టీ శ్రేణులకు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం అంబటి రాంబాబు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించారు. యాంజియోగ్రామ్ చేసిన అనంతరం, గుండె రక్తనాళాల్లో రెండు బ్లాకులు ఉన్నట్లు నిర్ధారించి, స్టెంట్లు వేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ప్రస్తుతం అంబటి రాంబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని స్పష్టం చేశాయి. ఈ వార్త తెలియడంతో తొలుత వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే, చికిత్స విజయవంతం కావడం, ఆయన వైద్యులు ఆయనకు అవసరమైన అన్ని పరీక్షలు ఆరోగ్యం నిలకడగా ఉందని తెలియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

# 2022లో సకల శాఖల మంత్రి నాపై భౌతికదాడి చేశారు.



**అమరావతి :** రాజ్యసభ మాజీ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయి రెడ్డి రాజకీయంగా పెను దుమారం రేపారు. వైసీపీలో ఉన్నప్పుడు తనకు ఎదురైన పరిస్థితులు, అవమానాలను వివరిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై నిప్పులు చ సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేశారు. తనపై "నమ్మకద్రోహి" అంటూ వైసీ పీలోని ఓ వర్గం దుష్ప్రచారం చేయిస్తున్నందునే ఈ లేఖ రాయాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశా రు. ఈ లేఖలో ఆయన చేసిన ఆరోపణలు, వెల్లడించిన విషయాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సజ్జల ఒక నమ్మకద్రోహి, టీడీపీ కోవర్ట్"నేనే గనక నమ్మకద్రోహిని అయితే, ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని సీబీఐ, ఈడీ చార్జిషీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. జగన్‌గారికి నమ్మకస్తుడిననే ఒకే ఒక్క కారణంతో ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా చేర్చారు. జగన్‌గారు 16 నెలలు జైల్లో ఉంటే, నేను 15 నెలలు జైల్లో ఉన్నాను. నమ్మకద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడిని" అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో ఏ-5గా, కాకినాడ సీపోర్టు కేసులో ఏ-2గా తనను చేర్చారని, కానీ ఈ రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో "సకల శాఖల మంత్రి" అయిన సజ్జల పేరు ఒక్క చార్జిషీట్‌లో కూడా లేకపోవడం గమనార్హమన్నారు. జగన్‌కు వెన్నుపోటు పొడుస్తూ, టీడీపీతో కలిసి ఎలా పనిచేయాలో, కేసులు లేకుండా ఎలా చూసుకోవాలో ఆ "కోటరీ నాయకుడికి" తెలిసినంత తనకు తెలియదని ఎద్దేవా చేశారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

**అమరావతి :** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

# బొప్పరాజు తీరు అనుమానం కలిగిస్తోంది




**అమరావతి :** ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు తీరు పై మంత్రి అనగాని ఆగ్రహం ఉద్యోగుల ముసు గులో బొప్పరాజు రాజకీయ అజెండాతో పనిచే స్తున్నారని ఆరోపణవైసీపీ బకాయిలను కూటమి ప్రభుత్వంపై నెట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టంఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వ్యవహారశైలిపై రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన ఉద్యోగుల సమస్యల అజెండాతో కాకుండా, ఒక స్పష్టమైన రాజకీయ అజెండాతో పనిచేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలను చెడగొట్టేలా బొప్పరాజు అతిపోకడలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. శనివారం మంత్రి అనగాని మీడియాతో మాట్లా డుతూ, "ఉద్యోగుల సమస్యల అజెండాగా బొప్ప రాజు పనిచేస్తున్నారా? లేక పొలిటికల్ అజెండాతో పనిచేస్తున్నారా?" అని సూటిగా ప్రశ్నిం చారు. చర్చల సమయంలో ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం చెల్లించకు ండా వదిలేసిన బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెట్టిందనే రీతిలో బొప్పరా జు దుష్ప్రచారం చేయడం సరికాన్నారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల చేసిన నిధుల గురించి బొప్పరాజు ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఆయన ధోరణి ఏంటో అర్థమవుతోంది. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై పూర్తి చిత్తశుద్ధితో ఉంది. తీవ్రమైన ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలోని పెండింగ్ బిల్లులను కూడా ఇప్పటికే చాలా వరకు చెల్లించాం" అని మంత్రి అనగాని వివరించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం వెనుక ఆయన ఉద్దేశాలు వేరే ఉన్నాయని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# 'ఉగ్రవాద రహిత ప్రాంతం దిశగా భారత్ లక్ష్యం'

ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్?సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు.గాంధీ కేంద్రం, శాస్త్రి మెమోరియల్ సందర్శభారత వస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని



మహాత్మాగాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించారు. భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ ప్రదేశాలు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్', 'యాంగీ ఉజ్బెకిస్థాన్' లక్ష్యాలకు అనుగుణంగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భారత్ భావిస్తోందని అన్నారు.ఎస్‌సీఓ సదస్సుకు హాజరుఉజ్బెకిస్థాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారని ప్రకటనలో ప్రేర్కొన్నారు. కిర్గిస్థాన్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు అక్కడ జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారని తెలిపారు. తన పర్యటన మధ్య ఆసియాలో భారతదేశ వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తుందని, ఈ ప్రాంతంతో నాగరిక సంబంధాలను మరింతగా పెంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన వీడ్కోలు ప్రకటనలో మోదీ, ఈ పర్యటన శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు అనే ఉమ్మడి సాధనను ముందుకు తీసుకెళుతుందని, ఈ విలువలే ప్రపంచంతో భారతదేశ సంబంధాలకు మూలస్తంభాలని అన్నారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిఎస్‌సీఓ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారని, 2017 నుంచి భారత్ ఈ సంస్థలో చురుకైన, నిర్మాణాత్మక సభ్యదేశంగా కొనసాగుతోందని మోదీ అన్నారు. సదస్సు చివరి రోజు జరిగే ప్లీనరీ సమావేశంలో ప్రధాని ప్రసంగించనున్నారని తెలిపారు. ఎస్‌సీఓ వేదికగా ప్రాంతీయ భద్రత, అనుసంధానం, ఆర్థిక అవకాశాలు, శాంతి, స్థిరత్వానికి సంబంధించిన అంశాలను భారత్ ప్రస్తావించనుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదం, వేర్పాటువాదం, అతివాదం వంటి సవాళ్లపై సభ్యదేశాలతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని మోదీ నొక్కిచెప్పనున్నారని అన్నారు. పొరుగు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వానికి నిరంతరం ముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో సమష్టి చర్యలు అవసరమని భారత్ అభిప్రాయపడుతోందని వెల్లడించారు. పుతిన్, జిన్‌పింగ్‌తో భేటీలపై ఆసక్తిఎస్?సీఓ సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మోదీ ఇతర దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ముఖ్యంగా పుతిన్‌తో జరిగే భేటీపై ఆసక్తి నెలకొంది. మధ్య ఆసియా దేశాలతో భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి సహకరించడమే పర్యటన ప్రధాన ఉద్దేశంగా ఉంది.

# సీఎం విజయ్ ఆకస్మిక తనిఖీ..
# జైలులో ఖైదీలతో నేరుగా మాట్లాడి



**చెన్నై:**తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ శుక్రవారం చెన్నై సమీపంలోని పుఝల్ సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైలు సదుపాయాలు, ఖైదీలకు అందుతున్న వైద్యం, ఆహారం, విద్య, వృత్తి శిక్షణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను కూడా తెలుసుకున్నారు పరిశీలించారు. క్వారంటైన్ ప్రాంతం, సందర్శకుల హాల్, జైలు ఆసుపత్రి, డ్రగ్ డీ-అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, మహాత్మా గాంధీ కమ్యూనిటీ కాలేజీ తరగతి గదులు, లైబ్రరీ, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. హై-సెక్యూరిటీ బ్లాక్, ఉరిశిక్ష అమలు చేసే ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఖైదీలతో సీఎం విజయ్ నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఖైదీలకు కేవలం శిక్ష విధించడం కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ ద్వారా పునరావాసానికి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు జైలులో పుస్తకాల లభ్యతను కూడా పెంచాలని సీఎం సూచించారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఖైదీల ఆసక్తులకు అనుగుణంగా వివిధ కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పుఝల్ జైలులోని వృత్తి శిక్షణ కేంద్రాన్ని కూడా విజయ్ పరిశీలించారు.ఖైదీలు తయారు చేసిన ఇనుప ర్యాకులు, పేపర్ కవర్లు, ఆఫీస్ ఫైల్ బోర్డులతో పాటు హ్యాండ్లూమ్, టైలరింగ్ విభాగాల్లో తయారవుతున్న వస్తువులను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కూడా తనిఖీ చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ ప్రభుత్వ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో ప్రభుత్వ చిన్నారుల ఆసుపత్రిని, అనంతరం దళిత విద్యార్థుల ప్రభుత్వ హాస్టల్‌ను కూడా ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

# మమతా బెనర్జీకి షాక్.



**కోల్‌కతా :**పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి షాక్ తగిలింది. కోర్టు నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. ఆగష్టు 28, శుక్రవారం కోల్‌కతాలో తృణమూల్ ఛాత్ర పరిషత్ (టీఎంసీపీ) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం జరిగింది. టీఎంసీపీ అంటే టీఎంసీకి చెందిన విద్యార్థి విభాగం.ఈ కార్యక్రమం నిర్వహించుకునేందుకు కోల్‌కతా హైకోర్టు పలు సూచనలు, నిబంధనలతో అనుమతించింది. దీని ప్రకారం కోల్‌కతాలోని క్యాథెడ్రల్ రోడ్డులోని ఒకవైపు మాత్రమే కార్యక్రమం నిర్వహించుకోవాలి. కానీ, రెండోవైపు కూడా నిర్వాహకులు కార్యక్రమం నిర్వహించారు. వాహనాల రాకపోకలకు అడ్డు తగిలారు. ఇదే సమయంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా నేతలు ప్రవర్తించారు. బ్యారికెడ్లు దాటుకుంటూ, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించారు. దీంతో నిర్వాహకులపై హస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఇప్పటికే శుక్రవారం టీఎంసీ అగ్రనేత అభిషేక్ బెనర్జీపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తాజాగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎస్ఐ అపు బైద్య ఫిర్యాదు మేరకు ఈ నమోదైనట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి మమతా బెనర్జీ హాజరయ్యారు. దీంతో ఆమెపై కేసు నమోదు చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఇతర నేతలపై కూడా కేసు నమోదైనట్లు తెలుస్తోంది.

# నేపాల్ వరదల్లో చిక్కుకున్న భారతీయులను
# త్వరగా స్వదేశానికి తీసుకురావాలని ఖర్గే విజ్ఞప్తి

: నేపాల్?లో భీకర వరదల కారణంగా నెలకొన్న పరిస్థితులపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరావాస చర్యలను మరింత ముమ్మరం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ముఖ్యంగా నేపాల్‌లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి అత్యవసర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
అవసరమైన ప్రాంతాల్లో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను నేపాల్‌కు పంపే అంశాన్ని పరిశీలించాలని ఖర్గే లేఖలో పేర్కొన్నారు. నేపాల్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రక్షణ, తరలింపు, సహాయక చర్యల్లో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించాలని సూచించారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో ఎన్‌డీఆర్ఎఫ్‌కు ఉన్న అనుభవం, సాంకేతిక నైపుణ్యం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అదే సమయంలో నేపాల్ ప్రజలకు అవసరమైన మానవతా, సహాయక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో ఖర్గే కోరారు.'భారతీయులను సురక్షితంగా తీసుకురావాలి'నేపాల్‌లో వరదల కారణంగా భారతీయులు, భారత సంతతికి చెందిన పలువురు చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. విదేశాంగ శాఖ తాజా సమాచారం ప్రకారం సుమారు 320 మంది భారతీయులు ఆచూకీ



తెలియకుండా ఉన్నారని తన లేఖలో పేర్కొన్నారు. వారిని గుర్తించి, అవసరమైన సహాయం అందించి, వీలైనంత త్వరగా సురక్షితంగా భారత్‌కు తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. వేలాది మంది ఆహారం, మందులు, నివాసం వంటి కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఖర్గే పేర్కొన్నారు. ఆగస్టు 26న రసువా జిల్లాలో సంభవించిన ఆకస్మిక వరదలు భారీ విధ్వంసం సృష్టించాయి. నేపాల్‌లో మృతుల సంఖ్య 579కు చేరగా, గల్లంతైన వారి సంఖ్య 1,924కు పెరిగింది కాగా, విదేశాంగ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 84 మంది భారతీయులను ఇప్పటికే రక్షించారు. వీరిలో తమిళనాడుకు చెందిన 21 మంది శుక్రవారం భారత్‌కు చేరుకున్నారు. మరో 63 మంది త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు.నేపాల్‌కు చేరిన 11 మంది భారత బృందంఇదిలా ఉండగా నేపాల్‌లో సహాయక చర్యలకు మద్దతుగా 11 మంది సభ్యులతో కూడిన భారత బృందం శనివారం నేపాల్‌కు చేరుకుంది. నేపాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు ఈ బృందాన్ని పంపినట్లు భారత రాయబార కార్యాలయ వర్గాలు తెలిపాయి. బృందంలో వైద్య సిబ్బందితో పాటు సొరంగాల రక్షణలో నైపుణ్యం ఉన్న నిపుణులు ఉన్నారు. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో స్థానిక అధికారులతో కలిసి వీరు రక్షణ చర్యల్లో పాల్గొననున్నారు. నేపాల్ ప్రభుత్వం తొలిదశలో తమ భద్రతా బలగాలనే గరిష్ఠంగా వినియోగించాలని భావించినప్పటికీ, ప్రత్యేక సాంకేతిక నైపుణ్యం అవసరమైన చోట అంతర్జాతీయ సాయం తీసుకోవడానికి సిద్ధమని ఇప్పటికే ప్రకటించింది. వరదల్లో మూడు డజన్లకు పైగా వంతెనలు కొట్టుకుపోవడంతో నేపాల్‌లో రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో 42 బైలీ వంతెనల నిర్మాణానికి భారత్, చైనాల సాయం కోరింది. త్వరగా ఏర్పాటు చేయడానికి వీలుగా ఉండే ఈ తాత్కాలిక వంతెనలు రవాణా మార్గాలను పునరుద్ధరించడంలో కీలకంగా మారనున్నాయి.స్వస్థలానికి చేరుకున్న తమిళనాడు యాత్రికులునేపాల్ విపత్తు నుంచి ప్రాణాలతో బయటపడిన 21మంది తమిళనాడు యాత్రికులు సురక్షితంగా స్వస్థలానికి చేరుకున్నారు. చెన్నై విమానాశ్రయంలో కన్నీటి దృశ్యాలు, భావోద్వేగాల మధ్య వారు తమ కుటుంబ సభ్యులనుసొరంగాల రక్షణలో నైపుణ్యం ఉన్న నిపుణులు కలుసుకున్నారు. కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళ్లిన వారు మృత్యుముఖం నుంచి బయటపడిన తీరును వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. కొండల పైనుంచి వరద సునామీలా దూసుకొచ్చిందని, టిమురె ప్రాంతంలోని మార్కెట్ మొత్తం తమ కళ్లముందే కొట్టుకుపోయిందని గద్గదస్వరంతో చెప్పారు. అనేక కష్టాలు పడి బార్డర్ పోలీస్ అవుట్‌పోస్ట్‌కు చేరుకున్న తమిళనాడు యాత్రికులకు నేపాల్ సైనికులు, అధికారులు ఆశ్రయం కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కాఠ్‌మాండూ నుంచి ఢిల్లీ మీదుగా ఎయిర్?ఇండియా విమానంలో వారు చెన్నైకి చేరుకున్నారు. తమను కాపాడిన నేపాల్ సైన్యానికి, తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాలకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# మనసు మార్చుకున్న నేపాల్- విదేశీ సహాయ బృందాల రాకకు అనుమతి- 626కి చేరిన మృతుల సంఖ్య

జలప్రళయంతో కనీవినీ ఎరుగనిరీతిలో దెబ్బతిన్న నేపాల్ మనసు మార్చుకుంది. వరద సహాయచర్యల కోసం విదేశీసాయం అవసరం లేదన్న తన నిర్ణయంపై వెనక్కి తగ్గింది. విదేశీ సహాయ బృందాల రాకకు అంగీకరించింది. భారత్, చైనా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలకు చెందిన సహాయ నిపుణులను అనుమతించింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండటం, విదేశీయులు భారీగా గల్లంతు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట్లో తమ సైన్యమే సహాయ చర్యలు చేపడుతుందన్న బాలేంద్ర షా ప్రభుత్వం అంతర్జాతీయంగా ఒత్తిడి పెరగటంతో వెనక్కి తగ్గింది. నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రం అంచనాల తర్వాత, విదేశీ నిపుణులు, సాంకేతిక బృందాలకు అనుమతి మంజూరు చేసింది. టన్నెల్స్‌లో చిక్కుకున్న వారిని రక్షించడం, డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాలను గుర్తించటానికి ఈ బృందాలు సాయం అందించనున్నాయి. 11 మంది సభ్యులతో కూడిన భారత నిపుణుల బృందం నేపాల్ చేరుకుంది. నేపాల్ ప్రభుత్వ సూచన మేరకు వైద్యులు, టన్నెల్ రెస్క్యూ నిపుణులను పంపినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నిపుణుల బృందం వరద



ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నట్లు పేర్కొంది.ఆందోళనకర రీతిలో పెరుగుతున్న మృతుల సంఖ్యఇదిలా ఉండగా, నేపాల్‌లో సంభవించిన ఘోర విపత్తులో మృతుల సంఖ్య ఆందోళనకరరీతిలో పెరుగుతోంది. నేపాల్? ప్రభుత్వం వెల్లడించిన నివేదికల ప్రకారం, ఇప్పటివరకు 626 మంది చనిపోయారు. గల్లంతయిన వారి సంఖ్య 2000కు పైనే ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు 5000 మంది నేపాల్ ఆర్మీతో సహా మొత్తం 11,000 మందికి పైగా భద్రతా బలగాలు సహాయచర్యల్లో పాల్గొన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాలను డిజాస్టర్ జోన్లుగా ప్రకటించిన నేపాల్ ప్రభుత్వం 2,500 మందిని సహాయ బృందాలు రక్షించినట్లు వెల్లడించింది. వారిలో 113మంది భారతీయులతో సహా 163మంది విదేశీయులు ఉన్నారని ప్రకటించింది. అయితే, మృతదేహాల ను భద్రపరచడానికి ఆసుపత్రుల్లో స్థలం కొరత ఏర్పడింది. బురదలో కూరుకుపోయిన మృతదేహాలను వెలికితీసే క్రమంలో వాటి సంఖ్య అంతకంతకు పెరిగిపోతోందని, వాటిని భద్రపరిచేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. త్రిశూలి, నారాయణి నదుల చిత్వాన్ పరివాహక ప్రాంతంలో దాదాపు 200 మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి మృతదేహాలు వస్తూనే ఉన్నందున, వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.దెబ్బతిన్న విద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు, వంతెనలువరద ప్రభావానికి జల విద్యుత్ ప్రాజెక్టులు, రోడ్లు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. త్రిశూలి, రసువా ప్రాంతాల్లోని వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో చిక్కుకున్న191మంది కార్మికులను అధికారులు సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ధుంచే, త్రిశూలి వద్ద ఏర్పాటు చేసిన అత్యవసర వైద్యకేంద్రాల ద్వారా 1,706 మందికి వైద్య సాయం అందించారు. వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో గత నాలుగు రోజులుగా మూసివేసిన ముగ్లింగ్-ఖాట్మండు ప్రధాన రహదారిని తిరిగి తెరిచారు. దీంతో దారిమధ్యలో నిలిచిపోయిన ప్రయాణికులకు భారీ ఊరట లభించింది.విపత్తు సహాయ నిధికి విరాళాల వెల్లువవరద ప్రభావిత ప్రాంతాలను నేపాల్ ప్రభుత్వం డిజాస్టర్ జోన్లుగా ప్రకటించింది. బాధితులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం 36 గంటల్లోనే కోట్లాది రూపాయలు జమయ్యాయి. శుక్రవారం రాత్రి వరకు 2.295 బిలియన్ల విరాళాలు అందినట్లు నేపాల్ ప్రధాని కార్యాలయ వర్గాలు తెలిపాయి. 10 మిలియన్ల రూపాయలు, అంతకంటే ఎక్కువ విరాళం ఇచ్చే సంస్థల మంత్రి స్వర్ణిమ్ వాగ్లే స్వయంగా విరాళాలను స్వీకరిస్తున్నారు. ఈ తాజా విరాళాలతో ఫండ్ బ్యాలెన్స్ 4.09 బిలియన్లకు చేరుకుంది.

# సీఎం కాన్వాయ్‌ను అడ్డుకుని..
# వాదనకు దిగిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం:** కాంగ్రెస్ నేత ఒకరు సీఎం కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. తాము ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రావాలని వాదనకు దిగా రు. ఈ నేపథ్యంలో ఆ కాంగ్రెస్ నేతను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేరళలో ఈ సం ఘటన జరిగింది. సాంఘిక సంస్కర్త నారాయణ గురు జయంతి సందర్భంగా శుక్రవారం చెంపా జంతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం సతీశన్ కాన్వాయ్‌లో బయలుదేరారు. అయితే చెంతి ప్రాంతంలో కూడా నారాయణ గురు జయంతి కార్యక్రమాన్ని అక్కడి కాంగ్రెస్ నేతలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆ కార్యక్రమంలో పాల్గొనాలంటూ సీఎం సతీశన్ కాన్వాయ్‌ను వారు అడ్డుకున్నారు.కాగా, వాహనం నుంచి దిగిన సీఎం సతీశన్, తిరువ నంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నాయకుడు అనిల్ కుమార్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం జరి గింది. కొద్ది నిమిషాల తర్వాత సీఎం సతీశన్ తిరిగి తన వాహనంలోకి ఎక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. చెంతిలో జరిగిన కార్యక్రమం తన అధికారిక షెడ్యూల్‌లో భాగం కాదని సీఎం సతీశన్ కార్యాలయం ఆ తర్వాత స్పష్టం చేసింది.మరోవైపు తిరువనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నాయకుడు అనిల్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం కాన్వాయ్‌ను అక్రమంగా అడ్డుకోవడం, నేరపూరిత బెదిరింపులు, ప్రభుత్వ అధికార విధులకు ఆటంకం కలిగించడం వంటి అభియోగాలకు సంబంధించిన పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు.నిందితుడు ముఖ్యమంత్రిని దూకుడుగా నిలదీశాడని, ముందుగా నిర్ణయించిన కార్యక్రమం అయినప్పటికీ ఆయన ఎందుకు హాజరుకాలేదని గట్టిగా ప్రశ్నించాడని పోలీసులు ఆరోపించారు. దూకుడుగా ప్రవర్తించవద్దని సీఎం సూచించినప్పుడు, 'నాకు కోపం వస్తే ఏం చేస్తారు?' అని నిందితుడు బెదిరించాడని, తద్వారా ముఖ్యమంత్రిని బహిరంగంగా అవమానించడమే కాకుండా కాన్వాయ్‌తో పాటు ఉన్న పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే, సీఎం వాహనాన్ని అడ్డుకున్నారన్న ఆరోపణలను డీసీసీ నేత అనిల్ కుమార్ ఖండించారు. వాదన సమయంలో సీఎం సతీశన్ ప్రవర్తన 'కాలేజీ విద్యార్థులు కొట్టుకుంటున్నట్లు'గా ఉన్నదని ఆయన విమర్శించారు. వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినప్పుడు మీడియాతో అనిల్ కుమార్ మాట్లాడారు. 'ఇది పార్టీ వర్గ రాజకీయాల్లో భాగం. వర్గతత్వమే సమస్య' అని ఆయన అన్నారు.